'ఆటా' పోటీల్లో ఎంపికైన కథ

విశ్వనాథ రమ



# అమ్మ

ఆ పెయింటింగ్ వైపు కన్నార్పకుండా, తమేకంగా నిశితంగా చూడసాగింది అంజలి. కొన్ని క్షణాలు చిత్తరువులా ఉండిపోయింది.

ఓ గిరిజన యువతి బిడ్డకి పాలిచ్చే దృశ్యాన్ని అద్భుతంగా కాన్వాసు మీదకెక్కించింది. చిత్రం పూర్తయ్యాక మనసంతా ఏదో తెలీని అనిర్వచనీయమైన అనుభూతితో నిండిపోయింది.

ఆ చిత్రాన్ని చూస్తూంటే ఇన్నాళ్ళకి తనకి పరిపూర్ణత కలిగినట్లయింది. ఢిల్లీలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనార్ట్స్ వాళ్ళు కండక్ట్ చేస్తున్న నేషనల్ పెయింటింగ్ కాంపిటీషన్ కమ్ ఎగ్జిబిషన్‌కి ఎంట్రీగా చిత్రాన్ని గీసి ఇవ్వాలని ఎన్నాళ్ళనుండో అనుకుంటోంది. ఆరాటపడుతోంది.

ఇన్నాళ్ళకి ఆ అరుదైన అవకాశం కలిగింది.

ఇందులో యోగిశ్వర్ ప్రోత్సాహం నూరుపాళ్ళు ఉంది.

"అంజలీ! నీలో అనంతమైన కళ దాగుంది. అంతకుమించి భావావేశం చిత్రాల్లో ఉట్టిపడుతుంది.

సజీవత్వం, వాస్తవికత, సృజనాత్మకత నీ చిత్రాల్లో ప్రతిబింబిస్తాయి. అంతర్జాతీయ స్థాయిలో నీకు గుర్తింపు లభిస్తుంది- అంటూ తన వెన్నుతట్టేవాడు.

"అంజలీ! నీలో అనంతమైన కళ దాగుంది. అంతకుమించి భావావేశం చిత్రాల్లో ఉట్టిపడుతుంది. సజీవత్వం, వాస్తవికత, సృజనాత్మకత నీ చిత్రాల్లో ప్రతిబింబిస్తాయి. అంతర్జాతీయ స్థాయిలో నీకు గుర్తింపు లభిస్తుంది- అంటూ తన వెన్నుతట్టేవాడు.

అతనితో పరిచయం కూడా విచిత్రంగా జరిగింది.

అతను కూడా మంచి ఆర్టిస్టు. ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ఓసారి కలిసాడు. అప్పుడు ముఖ పరిచయం తప్ప మాట్లాడుకోలేదు.

తర్వాత సాలార్‌జంగ్ మ్యూజియంలో చిరునవ్వు చిందిస్తూ మాటలు కలిపాడు. అప్పుడే తెలిసిపోయింది. చిత్రాలు గీయడమంటే అతనికి ప్రాణమని.

"అంజలీ! ప్రకృతిలో కనిపించే పొడుగాటి చెట్లను, పర్వతాలను గీయడం నాకు గొప్పగా అనిపించదు.

అసలు ప్రకృతి మనకెప్పుడూ ఒకే రీతిలో కనిపిస్తుంది.

మారని జల పాతాల్ని, స్థిరమైన కొండల పంక్తుల్ని చిత్రీకరించడంలో ప్రతిభ కనిపించదు. థ్రిల్ ఉండదు.

రుతువుల్ని బట్టి మనుషుల్లో ప్రస్ఫుటించే భావాలు నేర్పుతో సజీవంగా మలచాలి. వాస్తవికతని యధాతథంగా చిత్రీకరిస్తే చాలు. చిత్రకారుడి లక్ష్యం నెరవేరినట్లే."

యోగీశ్వర్ పలుకులు ఎప్పటికప్పుడు మననం చేసుకుంటూ ఎన్నో చిత్రాలు గీసేది. ఎన్నెన్నో బహుమతులు, ప్రశంసలు అందుకొంది.

అతనితో స్నేహం క్రమంగా ప్రేమగా మారింది.

యోగిశ్వర్ ఆర్కిటెక్ ఇంజనీరు. తమిద్దరికీ కళ అంటే ప్రాణంకన్నా ఎక్కువ. ఇద్దరూ చిత్రాలకి ప్రాణం పోయడంలో పోటీపడతారు.

వయసు ప్రభావానికి ఎలాంటి వాళ్ళయినా అతీతులు కారేమో!

యోగిశ్వర్ సాన్నిధ్యంలో సర్వం మర్చిపోయేది.

కుంచెతో కళాఖండాలు సృష్టిస్తూనే... తమిద్దరూ దగ్గరయ్యారు.

మానసికంగా, శారీరకంగా రసరమ్య జగత్తులో విహరించడం మొదలుపెట్టారు, యోగిశ్వర్‌తో గడిపిన మధురానుభూతులు నెమరువేసుకొంటూ చిత్రాల్లో సజీవత్వంకోసం అహర్నిశలు కృషిచేసేది.

క్రమక్రమంగా తన శరీరంలో ఏవేవో మార్పులు చోటుచేసుకోవడం గమనించింది. ఏదో అనుమానం వచ్చి డాక్టర్ దగ్గరికి వెళ్ళింది.

డాక్టర్ చెప్పిన నిజం విని తన గుండాగిపోలేదు. పెళ్ళికాకుండానే గర్భవతినయ్యాననే భయం, బాధ కలగలేదు!

మాతృత్వపు మధురిమల్ని త్వరలోనే పొందుతుందనే ఆనందం శరీరమల్లా పాకింది.

ఆ అనుభూతులు గుండెలో ఏరులా పొంగడంవల్ల కాబోలు!

కాంపిటేషన్‌కోసం ఏ చిత్రం గీయాలనుకున్నా కళ్ళముందు బోసి నవ్వుల పాపాయి కనిపించేది.

కుంచెతో మరే దృశ్యాన్ని చిత్రీకరించలేకపోయింది.

బిడ్డకి స్తన్యాన్ని అందిస్తూ... తల్లి ఎంత సంతృప్తిని పొందుతుందో!

పరిపూర్ణమైన ఆ జీవితాన్ని ఊహిస్తూ, గీస్తున్న చిత్రంతో మమేకమైపోతూ... అద్భుతమైన కళాఖండాన్ని సృష్టించింది.

తను గర్భవతిననే నిజం యోగీశ్వర్‌కి వెంటనే చెప్పాలనిపించలేదు.

ముందు పెయింటింగ్ చూపించాలి.

అతని హావభావాలు గమనించి కాంపిటేషన్ రిజల్ట్ తెలిపాక అసలు నిజం చెప్పి అతణ్ణి ఉక్కిరి బిక్కిరి చేయాలి.

ఎంతలా సంతోషిస్తాడో ప్రత్యక్షంగా చూడాలి.

ఈ పెయింటింగ్ వేయడంలో ముఖ్య ఉద్దేశ్యం ఇదా... అంటూ తనని గాల్లోకి ఎత్తేయడూ!

"మార్వలెస్! ఫెంటాస్టిక్!" అంటూ చప్పట్లు వినిపించడంలో అంజలి ఉలిక్కిపడి వెనక్కి తిరిగింది.

ఎదురుగా వెలుగు నిండిన కళ్ళతో యోగీశ్వర్.

"అంజలీ! నీ పెయింటింగ్‌కి తప్పకుండా ప్రైజ్ వస్తుంది. నీలో ఇంత కళ దాగుందని కల్లో కూడా ఊహించలేదు. నీలాంటి ఆర్టిస్టుని కూడా ఇంతవరకు చూళ్ళేదు!"

పొగడ్తలకి అంజలి మొహంలో సిగ్గు దొంతరలు ప్రవేశించాయి.

ఈ పెయింటింగ్ చూసి యోగీశ్వర్ ఎంతగానో మురిసిపోతున్నాడు.

ఇంక తను గర్భవతినని తెలిస్తే...!

అతని ఆనందానికి హద్దులుండవేమో!

అయినా ఈ నిజాన్ని ఇప్పుడే చెప్పకూడదు. కాంపిటేషన్ రిజల్ట్

తెలిసాక చెప్పాలి. దృఢంగా అనుకొంది అంజలి.

ప్రేమగా ఆమె చేయందుకున్నాడు యోగీశ్వర్.

"నీలాంటి ఆర్టిస్టు తోడు జీవితాంతం కావాలనుకున్నాను. నా కల నిజమైంది. మనం త్వరలో పెళ్ళిచేసుకుందాం!"

'పెళ్ళి చేసుకునే పరిస్థితి కూడా ఏర్పడింది యోగీశ్వర్'. మనసులోనే అనుకొంది అంజలి.

* * *

అంజలి చిత్రీకరించిన 'అమ్మ' చిత్రానికి కాంపిటేషన్‌లో మొదటి బహుమతి వచ్చింది.

ఎందరెందరో ప్రముఖులు, ఆర్టిస్టులు ప్రశంసల జల్లు కురిపించారు.

ఒక్కసారిగా అంజలి మొహంలో పున్నమి వెలుగులు సాక్షాత్కరించాయి.

"మీ విజయం వెనుక ఎవరున్నారు?" విలేఖర్లు ప్రశ్నించినప్పుడు చిరునవ్వుతో మౌనంగా ఉండిపోయింది తప్ప ఎలాంటి సమాధానం ఇవ్వలేదు.

ఔను! ఎవరున్నారు? అతను యోగీశ్వర్‌కాక మరెవరు?

తన మనసు దోచి, అనుక్షణం తనని ప్రోత్సహించే వ్యక్తి. తను గర్భం దాల్చడానికి అతనే కారకుడు.

త్వరలో తల్లి కాబోతోందనే ఆనందంతో, ఆ అనుభూతులు మనసుని మైమరపిస్తుంటే... అద్భుతమైన చిత్రాన్ని గీయడానికి శాయశక్తులా ప్రయత్నించింది.

నూటికి నూరుపాళ్ళు విజయం సాధించింది.

ఇంక ఆలస్యం చేయకూడదు. ఈ 'నిజాన్ని' వెంటనే యోగీశ్వర్‌కి చెప్పాలి.

ఆ రాత్రి...

హోటల్ ముందున్న గార్డెన్‌లో కూర్చున్నారు అంజలి, యోగీశ్వర్.

"శుభవార్త చెబుతానని ఉదయంనుండి ఊరిస్తున్నావు అంజలీ! టెన్షన్ తట్టుకోలేకపోతున్నాను. వేగంగా చెప్పు. ఆ సంతోషాన్ని ఇద్దరం పంచుకుందాం!" అన్నారు యోగీశ్వర్.

అంజలి వదనం సిగ్గుతో ఎర్రబడింది. అసలీ వార్తని ఎలా చెప్పాలో అర్థంకాలేదు.

కాని ఎన్నాళ్ళు మొహమాటపడుతుంది?

జరిగిన దానికి తమిద్దరూ బాధ్యులు. మనసా వాచా... అతడు తనని పెళ్ళిచేసుకోవడానికి సుముఖంగా ఉన్నాడు.

చెప్పడానికి సంశయమెందుకు?

జరిగినదంతా యోగీశ్వర్‌కి పూసగుచ్చినట్లు చెప్పి "యోగీ! వెంటనే మనం పెళ్ళిచేసుకుందాం!" అంది ఆతృతగా.

అంతే! తల మీద వేలకొలది పిడుగులు పడ్డట్లుగా... ఆమెవైపు చూసాడతను. ఎన్నో రకాల భావాలు అతనిలో ప్రస్ఫుటించాయి.

అసహనంగా... చుట్టూ చూస్తూ తల వొంచుకున్నాడు.

ఐదు నిమిషాలు గడిచినా వొంచిన తలెత్తకుండా మౌనంగా ఉన్నా అతణ్ణి చూస్తుంటే పరిస్థితి మెల్లమెల్లగా అర్థమవసాగింది అంజలికి.

సగటు మగాడు అతనిలో కనిపించసాగాడామెకి, అయినా ఓర్పుతో అతని సమాధానం కోసం ఎదురు చూడసాగింది.

కొన్ని క్షణాల తర్వాత తలెత్తి క్రాఫ్ సరిచేసుకొంటూ అన్నాడు.

"అంజలీ! అబార్షన్ చేయించుకో! పిల్లలు పుడితే నీకు కళ మీద ఇంట్రెస్టు తగ్గిపోతుంది. బాధ్యతలు ఎక్కువైతే నీలో దాగిన కళ మరుగున పడిపోతుంది.

ఓ మంచి ఆర్టిస్టుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలంటే ఇలాంటి ఆపేక్షలు వొదులుకోవాలి. అనుబంధాలకి స్వస్తి పలకాలి. పిల్లలంటే ఎంతమాత్రం నాకిష్టం లేదు. నా మాట విని వేగంగా అబార్షన్ చేయించుకో!"

స్థాణువైంది అంజలి.

ఈ మాటలంటున్నది తనని ప్రేమించిన యోగీశ్వరేనా అన్న అనుమానం కూడా కలిగింది.

నాణానికి బొమ్మ, బొరుసు ఉంటాయనుకుంది.

కాని ఓ కళాకారుడి మనసులో కూడా ఇలాంటి ద్వంద్వ ప్రవృత్తి ఉంటుందన్నమాట. వికృతమైన ఆలోచన్లు ఉంటాయి.

పండంటి బిడ్డని త్వరలో కంటుందనే ఆశతో, ఆరాటంతో, ఆ అనుభూతులు తలచుకొంటూ... గీస్తున్న చిత్రంతో మమేకమైంది.

ఛ్యా...

ఓ పెయింటింగ్‌లో మాతృత్వపు మమకారాన్ని చూసి మెచ్చుకొన్న కళాకారుడు జీవితంలో వాస్తవానికి ఎందుకు అంగీకరించలేకపోతున్నాడు.

జీవం లేని బొమ్మని మెచ్చుకున్న మనిషి, కడుపులో ప్రాణంపోసుకొన్న పిండాన్ని చంపేయమని సలహా ఇస్తున్నాడు. ఎంత విచిత్రం?

ఔదార్యమంటే ఇదా!

"అంటే ఇక ముందు మనకెప్పుడూ... పిల్లలుండరా!" కాస్త సీరియస్‌గానే అడిగింది.

అతడు తల అడ్డంగా ఊపాడు.

"సగటు మనిషి జీవితానికి భిన్నంగా ఉంటేనే కళాకారుడు తన రంగంలో రాణిస్తాడు." స్థిరంగా అన్నాడతను.

"అంటే ఆర్టిస్టుకి ఎలాంటి ఆశలు కోరికలు ఉండకూడదు." ఔనన్నట్లుగా తలాడించాడతను.

విరక్తితో కూడిన నవ్వు అంజలి అధరాల మీద తారసలాడింది. "స్పందన లేనప్పుడు ఈ కళాకారుడు తన కళని కొనసాగించడం అనవసరం. అపురూపంగా



అంతే! తల మీద వేలకొలది పిడుగులు పడ్డట్లుగా... ఆమెవైపు చూసాడతను. ఎన్నో రకాల భావాలు అతనిలో ప్రస్ఫుటించాయి. అసహనంగా... చుట్టూ చూస్తూ తల వొంచుకున్నాడు. ఐదు నిమిషాలు గడిచినా వొంచిన తలెత్తకుండా మౌనంగా ఉన్నా అతణ్ణి చూస్తుంటే పరిస్థితి మెల్లమెల్లగా అర్థమవసాగింది అంజలికి.

పెంచుకొన్న మొక్కకి పువ్వులు పొస్తే ఎంత సంతోషిస్తామో! అలాగే కడుపులో బిడ్డ పెరుగుతూంటే... ఆ ఆనందం వర్ణనాతీతం.

కళా జగత్తులో ఎత్తుకి ఎదగాలని కన్నబిడ్డని కడుపులోనే చంపడం నావల్లకాదు. స్పందన లేని మనిషి శవంతో సమానం. మీ కోరిక ప్రకారం అబార్షన్ చేయించుకొని ఆత్మవంచనతో చిత్రాలు గీయలేను. నా బిడ్డకి ద్రోహం చేయలేను.

గుర్తింపు కోసం, అవార్డులకోసం కడుపులో బిడ్డని చంపడం ధర్మమా! ఆలోచించండి!!

యోగీశ్వర్ మారు పలకలేదు.

అంజలికి అతని మనస్తత్వం పూర్తిగా అర్థమైంది.

బిడ్డకోసం అతన్ని శత విధాల ఒప్పించాలని ప్రయత్నించడం, మౌనపోరాటం చేయడం అవివేకమనిపించింది.

తన బిడ్డని పోషించుకోగలదు. ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా బ్రతగ్గలదు. ఇంక అతనితో తనకేం పని? విసురుగా అక్కణ్ణుంచి లేచింది అంజలి.

మరుక్షణంలోనే ఆటోలో స్టేషన్‌కి బయలుదేరింది.

* * *

రోజులు గడుస్తున్నాయి. కడుపులో బిడ్డ పెరుగుతూంటే అంజలి నిశ్చింతగా ఉండలేకపోతోంది. ఇంట్లో తల్లితండ్రి ఎప్పటికప్పుడు యోగీశ్వర్ గురించి అడుగుతున్నారు.

తమిద్దరూ ఒకర్నొకరు ఇష్టపడ్డారని వాళ్ళకి తెలుసు. కాని... తర్వాత జరిగిన విషయాలేవి తెలీవు.

యోగీశ్వర్ ఈమధ్యనే ఇంటికి ఫోన్ చేసాడు. 'బిడ్డని కంటే కను. ఏ శరణాలయంలోనో, స్వచ్ఛంద సేవా సంస్థకో ఇచ్చేయ్' అని.

కోపాన్ని నిగ్రహించుకోలేక టక్కున ఫోను పెట్టేసింది.

కాని... రోజురోజుకీ తనలో మార్పులు గమనిస్తున్న తల్లి శారద అసలు విషయాన్ని గ్రహించింది.

ఈ విషయం బయటికి పొక్కితే ఇంటి పరువు పోతుందని కాబోలు! తన మనసు మార్చడానికి ప్రయత్నించింది.

"యోగీశ్వర్, నువ్వు మనస్ఫూర్తిగా ప్రేమించుకున్నారు. యోగీశ్వర్ మనసు మారితే పిల్లల మరో నాలుగేళ్ళ తర్వాత పుడతారు.

హాయిగా అతను చెప్పినట్లు అబార్షన్ చేయించుకో. ఇద్దరూ పెళ్ళిచేసుకొని హాయిగా ఉండండి.

పెళ్ళిగిళ్ళి లేకుండా పిల్లల్ని కంటే... ముందు ముందు ఎన్నో కష్టాలు ఎదుర్కోవాలి!

ఆమె సున్నితంగానే ఈ విషయం చెప్పడానికి కారణం ఆర్టిస్టుగా తనకున్న పేరుప్రఖ్యాతులు.

తల్లి హితబోధ విన్నాక అంజలి మనసులో మళ్ళా యోగీశ్వర్ రూపం నిండుగా విస్తరించసాగింది.

తను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి ఆర్టిస్టుగా ఎదగడానికి కారణం అతనే.

కడుపులో ఉన్న బిడ్డకోసం అతనికి దూరమవాలని నిశ్చయించుకొంది తప్ప... తమిద్దరి మధ్యా ఎలాంటి కక్షలు, కావేషాలు లేవు.

తల్లి చెప్పినట్లు అబార్షన్ చేయించుకుంటే...!

వో! వొంట్లో ఉన్న సర్వశక్తులు ఆ నిర్ణయానికి ఒప్పుకోలేదు.

ముందు ఏదైనా ఉద్యోగం చూసుకోవాలి.

'యోగీశ్వర్ కావాలో!' బిడ్డ కావాలో అప్పుడాలోచించాలి. గట్టిగా అనుకొంది అంజలి.

(మిగతా 12వ పేజీలో)

(9వ పేజీ తరువాయి)

అంజలీ! పేపర్లో ప్రకటన వేయగానే మా అనాధాశ్రమంలో పనిచేయడానికి ఎందరెందరో అమ్మాయిలు వచ్చేవారు.

మూణ్ణెల్లో, నాలుగు నెలలో పనిచేసి మంచి ఉద్యోగం రాగానే వెళ్ళిపోయేవారు. ఇక్కడ పిల్లలకి కావలసినది ప్రేమాభిమానాలు పంచే అమ్మ.

వాళ్ళ చేత ఓ టీచర్‌లా హోమ్‌వర్క్ చేయించాలి. అమ్మలా ఆలనా పాలనా చూడాలి.

విధి వంచితులైన ఈ పిల్లల జీవితాల్లో వెలుగునింపాలనే ఆకాంక్ష ఇక్కడ పనిచేసే వాళ్ళలో ఉండాలి.

మిమ్మల్ని ఓ వార్డెన్‌లా వాళ్ళకి పరిచయం చేయను. ఓ అమ్మలా పరిచయం చేస్తాను. కొన్నాళ్ళు పనిచేసి... మధ్యలో మీరు వెళ్ళిపోతే ఆ పసిపిల్లల ప్రాణాలు విల విల లాడతాయి.

సాధ్యమైనంతవరకు ఇక్కడ కొన్నేళ్ళు పనిచేయడానికి ప్రయత్నించండి.

చెప్పడం ముగించి అంజలి వైపు సాలోచనగా చూసాడు ఏడుపదులు నిండిన పీటర్.

వృద్ధాప్యంలో కూడా అనాధ పిల్లల మీద అతను కనపరుస్తున్న శ్రద్ధ చూసి అంజలి మనసు ద్రవించింది.

పేపర్లో ప్రకటన చూసి... ఈ అనాధాశ్రమంలో జాబ్ చేయడానికి వచ్చింది. పైగా తనకిప్పుడు ఉద్యోగం ఎంతైనా అవసరం.

స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం ఉన్నప్పుడు ఎవరి నీడలోను బ్రతకక్కర్లేదు. కాని... ఈ ఉద్యోగంలో స్థిరపడటమనేది తన చేతుల్లో లేదు.

ఇటు యోగీశ్వర్ కావాలో... అటు బిడ్డ కావాలో ఇంకా తేల్చుకోలేకపోతోంది. అయినా ఉద్యోగం కోసం పీటర్ చెప్పినట్లు వినక తప్పదు.

"ఇక్కడ కొన్నాళ్ళు జాబ్ చేయడానికి ప్రయత్నిస్తాను!" మెల్లగా అంది. పీటర్ కళ్ళు ఆనందంతో వెలిగిపోయాయి.

"రామ్మా!" అంటూ లోపల హాల్లోకి తీసుకు వెళ్ళాడతను.

మౌనంగా అతని వెంట నడిచింది అంజలి. లోపలి హాల్లో కనిపించిన దృశ్యం చూసి అంజలి మనసు బరువెక్కింది.

ముక్కుపచ్చలారని పిల్లలు మంచాల మీద పడుకున్నారు. మరి కొందరు కేరింతలు కొడుతూ ఆడుకొంటున్నారు.

ఏ తల్లులు కన్నబిడ్డలో...!

దిక్కులేక... అనాధలయ్యారు.

కామంతో, కోరికతో కళ్ళు మూసుకొని కని నిర్దాక్షిణ్యంగా నడిరోడ్డు మీద విసిరేస్తారు. పిల్లల జీవితాల గురించి ఆలోచించరు.

కడుపు తీపి జీవితాంతం వెంటాడదా!

ఆప్యాయత ఎరుగని ఆ పసివాళ్ళ ఆలనా పాలనా చూడ్డం ఎంత అదృష్టం.

అభిమానంగా ఆ పిల్లల్ని ముద్దాడింది అంజలి. కొందర్ని గుండెకి హత్తుకొంది.

ఆ పిల్లల బోసి నవ్వులు చూస్తుంటే... హృదయంలో బాధ క్రమంగా సద్దుమణిగింది.

పీటర్ మరో హాల్లోకి అంజలిని తీసుకువెళ్ళాడు.

నాలుగు, ఐదు కె.జి క్లాసులు చదువుతున్న పిల్లలున్నారక్కడ. స్కూళ్ళకి వెళ్ళడానికి రడీ అవుతున్నారు.

అందరూ తనవైపు తమాషాగా కళ్ళు తిప్పుతూ వింతగా చూడ్డం గమనించింది అంజలి. పీటర్ వాళ్ళ వైపు చూస్తూ "ఈ రోజు నుండి ఈ అమ్మ మీ చేత హోమ్‌వర్క్ చేయిస్తారు. కథలు చెప్తారు. మీరు సరిగ్గా భోజనాలు చేస్తున్నారో లేదో చూస్తారు. సరేనా!" అన్నాడు నవ్వుతూ.

పిల్లలు ఒకరి మొహాలొకరు చూసుకొంటూ నవ్వారు. మరి కొందరు చేతులు జోడించడం గమనించింది.

అంజలికి ఒక పక్క దుఃఖం ఆగడం లేదు. అలలు, అలలుగా పొంగి పొరలుతున్న ఆవేదన బలవంతంగా అణచుకొని... పిల్లల్ని దగ్గరికి తీసుకొంది.

పీటర్ మళ్ళా అన్నాడు. "ఓర్పు, సహనంతో ఈ పిల్లల్ని చూడాలి. అసలే వీళ్ళు అనాధలు. ఎలాంటి చిన్న మాటన్నా ఏడుస్తారు. వీళ్ళేం చెప్పినా వినడం, సముదాయించడం మన బాధ్యత."

తలూపింది అంజలి. అప్పటికే ఆమెలో... ఏదో కదలిక మొదలైంది. అనంతమైన చైతన్యం అణువణువునా విస్తరించసాగింది.

**అంతే! ఒక్కసారిగా పిల్లలందరూ నోళ్ళు విప్పారు. 'అమ్మా! వెళ్ళొద్దు. మమ్మల్ని అన్యాయం చేయకు. మాకు అమ్మ కావాలి!'. అంతే! అంజలి నిశ్చేష్టురాలైంది. గుండె నీరైంది. ఇంకా లోకం పోకడ తెలీని ఈ పిల్లలకి... ఇంత పెద్దమాటలెలా తెలిసాయి. సమాజం ఈ పిల్లలకి చేయూతనివ్వకపోగా... ఇలాంటి మాటలతో వాళ్ళ గుండెల్ని చిల్లులు పొడుస్తుందన్నమాట. అనాధలని, అన్యాయమైపోయారని కడుపులో కన్నీరు జలపాతంలా ఉరుకుతూంటే బాధగా కళ్ళు మూసుకొంది అంజలి.**

పీటర్ చెప్పవలసినవన్నీ చెప్పి తన గదిలోకి నడిచాడు.

పుస్తకాలు, బేగులతో పిల్లలు ముందుకి అడుగులు వేస్తూ "అమ్మా! టాటా! బై! బై!" అన్నారు. ఆయాలు పిల్లల చేయందుకున్నారు. అంజలి సంతోషంగా చేయి ఊపింది.

వాళ్ళ అభిమానం చూస్తుంటే తనని తాను మైమరచిపోతోంది అంజలి. వాళ్ళెవరు? తనెవరు? ఈ రోజు తనని చూడగానే వాళ్ళ కళ్ళల్లో ఎన్ని మెరుపులో!

'అమ్మా' అనే రెండక్షరాల్లో అనంతమైన ప్రేమ దాగుంది కాబోలు!

ఆ ప్రేమ కోసం వాచిపోయిన చిన్నారుల మనసుల్లో... అమ్మగా నిలిచిపోవడం కూడా అదృష్టమే. ముక్కలైన జీవితాల్లో ఉషోదయం నింపడం ఎంత గొప్పతనం!

కె.జి.క్లాసు పిల్లలు వెళ్ళిపోగానే అంజలి పసి పిల్లల దగ్గరికి నడిచింది.

ఆయాలు వాళ్ళకి పాలు పెడుతున్నారు. వాళ్ళ చేతుల్లో పాల సీసాలు తీసుకొని అంజలి స్వయంగా కొంతమందికి పాలు పట్టింది.

ఆ లేత మొహాలు చూస్తుంటే... మనసంతా తృప్తితో నిండిపోయింది. పిల్లలు పడుకొన్న పరుపులు, దుప్పట్లు నీట్‌గానే ఉన్నాయి. పీటర్ అనాధాశ్రమాన్ని... అందమైన ఆశ్రమంగా తీర్చిదిద్దుతున్నాడనిపించింది అంజలికి.

మధ్యాహ్నం ఒంటిగంటవుతూంటే పీటర్ వచ్చి భోజనం సంగతి గుర్తుచేసాడు. అంతవరకు పిల్లల్ని ఆడిస్తూ ఉండిపోయింది అంజలి. పిల్లల పట్ల ఆమె అభిమానాన్ని చూసి ఆయాలు కూడా ముగ్ధులయ్యారు.

డైనింగ్ హాల్లోకి అంజలి అడుగుపెట్టగానే పీటర్ అన్నాడు.

"నేనే దగ్గరుండి వంట మనిషి చేత వంటలు వండిస్తాను. పసి పిల్లల ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉంటాను!" అంటూ అంజలి కంచం నిండా అన్ని రకాల వంటలు వడ్డించాడు.

అతను చూపిస్తున్న వాత్సల్యానికి అంజలి మనసు గోదారిలా ఉప్పొంగింది. లోలోపలే అతని సహృదయతకి జోహార్లర్పించింది.

ఏ దేశస్థుడైతేనేం? ఏ మతస్థుడైతేనేం? మనసునిండా మానవత్వం ఉన్నప్పుడు అతడు మహనీయుడే.

సాయంకాలం ఐదవగానే పిల్లలందరూ స్కూళ్ళ నుండి బిలబిలమంటూ వచ్చారు.

ఆయాలు వాళ్ళ డ్రస్సులు మార్చి స్నానం చేయించగానే అంజలి బిస్కట్లు, పాలు అందరికీ ఇచ్చింది.

రోజూ పాలు తాగనని ఏడ్చే పిల్లలు కూడా... ఆ రోజు అంజలి చెబుతున్న కథలు వింటూ పాలు త్రాగడం మొదలుపెట్టారు.

టైమ్ చూసింది అంజలి. ఆరవుతోంది. వేగంగా ఇంటికి వచ్చేస్తానని తల్లితో చెప్పింది. పీటర్ రోజూ రాత్రి తొమ్మిది వరకు అనాధాశ్రమంలో ఉండాలని చెప్పాడు. ఈ రోజు వేగంగా వెళ్ళిపోవడానికి పర్మిషన్ ఇచ్చాడు.

మొదటిరోజు కాబట్టి.

అంజలి పిల్లలువైపు చూస్తూ "రాత్రి అల్లరి చేయకుండా భోజనాలు చేయండి. నేనింటికి వెడతాను. రేపట్నుంచి... రాత్రి భోజనం దగ్గరుండి తినిపిస్తాను.

'సరేనా!' అంది అక్కణ్ణుంచి లేస్తూ.

అంతే! ఒక్కసారిగా పిల్లలందరూ నోళ్ళు విప్పారు.

"అమ్మా! వెళ్ళొద్దు' మమ్మల్ని అన్యాయం చేయకు. మాకు అమ్మ కావాలి!"

అంతే! అంజలి నిశ్చేష్టురాలైంది. ఆమె గుండె నీరైంది.

ఇంకా లోకం పోకడ తెలీని ఈ పిల్లలకి... ఇంత పెద్ద మాటలెలా తెలిసాయి. సమాజం ఈ పిల్లలకి చేయూతనివ్వకపోగా... ఇలాంటి మాటలతో వాళ్ళ గుండెల్ని చిల్లులు పొడుస్తుందన్నమాట. అనాధలని, అన్యాయమైపోయారని కడుపులో కన్నీరు జలపాతంలా ఉరుకుతూంటే బాధగా కళ్ళు మూసుకొంది అంజలి.

కడుపులో బిడ్డ కూడా "అమ్మా! అన్యాయం చేయకే!" అంటూ చేతులు జోడించినట్లనిపించింది.

పైట కొంగుతో కన్నీళ్ళు తుడుచుకొంటూ ప్రేమగా కడుపు రాసుకొంది. తన వైపు ఆశగా చూస్తున్న పిల్లల దగ్గర కూర్చుంటూ అంది.

"ఇక్కడే ఉంటాను. ఈ రోజు నుండి నేనే మీ అమ్మని!"

ఆ మాటకే పిల్లల్లో వెయ్యి ఏనుగుల బలం వచ్చింది. అంజలి చుట్టూ చేరిపోయారు.

తర్వాత ఆఫీసు రూమ్‌లోకి వెళ్ళి...పీటర్ వైపు చూస్తూ "నాలుగైదేళ్ళు కాదు. జీవితాంతం ఇక్కడే పనిచేస్తాను!" అంది.

చెమర్చిన కళ్ళని తుడుచుకొంటున్న అంజలిని చూడగానే పీటర్‌కి పరిస్థితి అర్థమైంది.

"గీతోపదేశాన్ని బోధించిన శ్రీకృష్ణుడు, శాంతిమయ జీవితంతో దుఃఖాన్ని పారద్రోలిన బుద్ధుడు, అహింసా మతంతో స్వాతంత్ర్య శంఖాన్ని పూరించిన గాంధీ... ఈ మహనుభావాల తత్వాల్ని, గొప్పతనాన్ని పుణికి పుచ్చుకొన్న అంజలివైపు కృతజ్ఞతగా చూసి చేతులు జోడించాడు.

'అమ్మా! నీ సంస్కారానికి నా జోహార్లు!"

ఆ రాత్రి ఇంటికి వెళ్ళగానే అంజలి తల్లితో అంది.

"యోగీశ్వర్ ఫోన్ చేస్తే ఖచ్చితంగా చెప్పు. నేను బిడ్డని కంటానని. నేను బ్రతికుండగా నా బిడ్డ అనాధ కాకూడదు. నా బిడ్డని నేను పోషించుకోగలను. నా నిర్ణయం మరి మారదు!"

★